ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 17 | మార్చి | 2025 | పేజీలు: 4



## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి

# దిష్టిబొమ్మ దహనం

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి!

### ఖండించిన కాంగ్రెస్ నాయకులు!

**రామారెడ్డి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మను దహనం చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ,కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నీ ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు. నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారు. దళిత ముఖ్యమంత్రి నీ చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చెర్మన్ అమ్ముల పశుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. రావుఫ్, యూత్ అధ్యక్షులు పిప్పరి గణేష్, మండల కో ఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, మండల నాయకులు అంబాయి ప్రసాద్, బీపేట నర్సింలు, సీనియర్ మండల నాయకులు బండి ప్రవీణ్, బండి బుచ్చయ్య, ఎర్రోళ్ల పెద్ద స్వామి, గంగ రాజాం గౌడ్, మండల మహిళా ఉప అధ్యక్షురాలు చెన్నూరు స్వరూప, నడుకుల లక్ష్మి, ఉమ్మెత్తల నర్సవ్వ,రామారెడ్డి టౌన్ అధ్యక్షులు బీపేట రంజిత్, టౌన్ యూత్ అధ్యక్షులు ఎండి అద్నన్, సోషల్ మీడియా కన్వీనర్ కె. సాయి,గిద్ద అధ్యక్షులు నూరుల్లా, కార్యకర్తలు ధర్నా లో పాల్గొన్నారు.

## పంట ఎండే...

# గుండె మండే!

### పాతాళానికి జలం
### కష్టపడి సాగుచేసిన వరి పంట
### కండ ముందే మేతకు
### పనిచేయని బోరు మోటర్లు
### ఆందోళనలో అన్నదాతలు



ఎల్లారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని అనేక గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంటలు సరైన నీరు అందకపోవడంతో కళ్ళముందే వరి పంటలు ఎండిపోవడంతో రైతుల గుండె ఎండిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటయి. వరిపై ఆశలు పెట్టుకున్న రైతుల ఆశలు ఆవిరి అయిపోతుంది. కళ్ళముందే ఇన్నాళ్లు కాపాడుకున్న పంటను ఎండబెట్టుకోవాల్సిన పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు కన్నీరే మిగులుతున్నది. 'ఏ ఊళ్లో చూసినా ఎండని చేను లేదు.. ఏడ్వని రైతు లేడు' అన్నచందంగా పరిస్థితి తయారైంది. యాసంగిలో ప్రధానంగా సాగు చేస్తున్న పచ్చటి పంట పొలాలు నీరు అందక ఎండిపోతున్నాయి. ఎన్నో ఆశలతో పెట్టుబడి పెట్టి పొలం కేజీవిలు కొట్టి వరి నాటు పెట్టి ఎరువులు చల్లి పంటలు సాగు చేస్తే పొట్టకు వచ్చే దశలో ..మిగతా 2లో

## ఈత వనంలో మంటలు

# మూడు వేల చెట్లు దగ్ధం





### దోమకొండ ఎస్సై దర్యాప్తు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 16. కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ శివారులోని ఆదివారం దోమకొండ కౌండిన్య గౌడ సంఘం వారికి చెందిన దోమకొండ గ్రామ శివారులోని ఈత వనంలో మంటలు అంటుకొని ఈతవనం లోని దాదాపు 3 వేల చెట్లు మంటలకు కాలిపోయినందున ఈ విషయంపై గౌడ సంఘం దోమకొండ వారు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి ఎస్సై ప్రవంతి దర్యాప్తు చేస్తున్నారు. ఈత వనం ప్రమాదవశాత్తు జరిగిందా? , ఇతర కోణంలో జరిగిందా అనే దానిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పంట ఎండే... గుండె మండే!

**మొదటి పేజీ తరువాయి...**

నీరు అందక పంటలు కళ్ళముందే ఎండిపోతుంటే రైతన్నల గుండెలు తరుక్కుపోతున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని ప్రధాన జీవనధారాలు ఉన్న పలుచెరులకు ఆశపడి వరి పంటలు సాగు చేస్తే బోర్లకు నీళ్లు అందకపోవడంతో పంట చేతికి వచ్చే క్రమంలో పంటలకు నీరు అందక భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయి దీనికి చేసేది ఏమీ లేక రైతులు తమ పంట పొలాలను పశువులకు మేతగా అందిస్తున్నారు.

## నేడు గోపాల్ పేట్ తైబజార్ వేలం

**నాగిరెడ్డిపేట్,మార్చి16(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామపంచాయతీకి చెందిన తైబజార్ వేలం పాటను సోమవారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు నిర్వహించే తైబజార్ వేలంలో ఆసక్తి గలవారు రూ.50 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.వేలం పాటలో దక్కించుకున్న వారు వేలంలో సగభాగం చెల్లించాలని ఆయన సూచించారు.



## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**ఎల్లారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల పరిధిలోని బాన్సువాడ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై రాంలింగం బాయి వద్ద ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ధృవపత్రాలు లేని వాహనాలకు ఫైన్ విధించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని సూచించారు. వాహనాలు నడుపుతూ మైనర్ లు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్పీకర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన
# కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 16** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను కామారెడ్డి జిల్లా పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,దళిత నాయకులు దహనం చేశారు. అనంతరం పెద్ద కొడపగల్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీ ఎలక్షన్లో ఒక్క సీటు కూడా గెలవలేము,ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్ పెట్టలేని స్థితిలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలుపొందాలాని అనుకుంటున్నారు. గత ఎన్నికలతో ఎలాంటి తీర్పు వచ్చిందో, అదే విదంగా తీర్పు ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఎస్సి సెల్ మండల అధ్యక్షులుఎర్రోళ్ళ మారుతి, ఎం ఆర్ పిఎస్ మండల అధ్యక్షులు సర్వగల్ల రవీందర్, మహిళా అధ్యక్షురాలు ఇందిరా,నాయకులు చిప్ప మోహన్,అక్కలి సాయి రెడ్డి




,మల్లప్ప పటేల్,శ్రీనివాస్ ,డాక్టర్ సంజీవ్, కల్లూరి పండరి,మొహిద్దిన్ పటేల్,సంతోష్ దేశాయ్, బస్వరాజ్ దేశాయ్, రషీద్, జిన్న రాములు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ దంపతులకు పరామర్శ





**రామారెడ్డి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం మోషముపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మిక యూనియన్ నాయకుడు భూపెల్లి దత్తాద్రి,మాజీ ఎంపీటీసీ ఉమాదేవి మామయ్య భూంపల్లి శివయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని ఉమ్మడి సదాశినగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తో పాటు పలువురు బారాస నాయకులు ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి, ఓదార్చి ధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు సంగి రాజలింగం బారాస నాయకులు లింబాద్రి నాయక్, ధర్మారావుపేట సురేష్, గొల్లపల్లి రెడ్డి మల్లేష్ మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో నల్లబ్యాడ్జీలతో
# కాంగ్రెస్ నాయకుల నిరసన

**ఎల్లారెడ్డి, మార్చి 16( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ...అత్యున్నతమై న శాసనసభలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని, స్పీకర్ ను ఏకవచనంతో సంభోదించడం సరైంది కాదని అన్నారు. దీన్ని కప్పి పుచ్చడం కోసం గతంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరిట గద్దెనెక్కిన టిఆర్ఎస్ నాయకులు దళితులకు మూడెకరాల భూమి, దళిత సీఎం చేస్తానన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులే, ఈరోజు దళితుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను క్షమాపణ కోరవలసిందిగా బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లకు సూచించారు. దళిత సామాజిక వర్గాలపై ఏకవచనాలతో అనుచిత వాక్యాలు చేయవద్దని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి మాటల తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ పార్టీ ఉనికిని కోల్పోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్



మత్తమాల ప్రశాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగం శ్రీనివాస్, గణేష్ నాయక్ , బిట్ల సురేందర్, మాజీ జడ్పీటిసి లు షేక్ గయాజుద్దిన్, ఉషా గౌడ్, పప్పు వెంకటేశం, బొండ్ల సాయిలు, సుఖేందర్ రెడ్డి, కర్రెన్న రమేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 16** దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసినందుకు ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.... మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి,సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమీషన్ ద్వారా సమగ్రబి బిఅధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు తగినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు ,మాజీ మంత్రి, సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి,ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి,రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో బీడీ కార్మికులకు రూ.4016ల

# జీవన భృతికి తగిన బడ్జెట్ కేటాయించాలి

### తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** ఈ నెల. 19,న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016,రూ,ల జీవన భృతి క్తె తగిన బడ్జెట్ కేటాయించాలనీ తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్ధిరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమలో పనిచేయు బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,బట్టి చటన్, తదితరులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ నేల 19,న జరిగే అసెంబ్లీ సమావేశంలో తగినంత బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ యస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు విధించిన 2014, సం, కటాఫ్ తేదీని తొలగించి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికుల ఓట్లు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని గత అనేక నేలలనుండి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కు స్దనిక ఎయం ఎల్ ఎ, మొద్దు నిద్ర లో ఉన్నారన్నారు, బీడీ కార్మికులు ఓట్లు తో అధికారి కణంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి యం,ఎల్ ఎ, అసెంబ్లీ లో బీడీ కార్మికుల జీవన భృతి విషయంలో మాట్లాడ కా



పోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికీ కైన ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి, బీడీ పరిశ్రమ లో పని చేయు కార్మికులందరికి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ, ల జీవన భృతి ఇవ్వాలని,2014,సంవత్సరం కటాఫ్ తేదీని తొలగించి, పరిశ్రమ లో పనిచేయు అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో రానున్న స్దనిక ఎన్నికలలో వీరికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు. బీడీ కార్మికులకు నేలకు 26,రోజు లు పని ల చేతి నిండా పని లేదు, నేలలో 10,రోజులు కూడా పని ఉండడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు విధించిందనీ, దిని పలింతగా బీడీ కార్మికులకు ఉన్న ఉపాది లేక వారి కుటుంబాలు అర్థ అకాలీ తో జీవిస్తున్నారన్నారు. అందుకని బీడీ కార్మికుల పోరాటం తీవ్రం కాకముందే అందరికీ 4016,రూ,జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చు 19, న జరిగే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో బీడీ కార్మికులకు ఎలాంటి షరతు లేకుండా 4016,రూ,ల జీవన భృతి క్తె తగిన బడ్జెట్ కెటాంచాలి,బీడీ కార్మికులకు 2014,పిబ్రవరి కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని, లేనిచో గ్రామంలో మండలం లో యం,ఎల్,ఎ,ను అధికార పార్టీ నాయకులను తిరుగానివ్వం అని,యం ఎల్,ఎ,ల ఇంటి ని ముఖ్య మంత్రి ప్రగతి భవనం ముట్టడి చేయడానికి క్తె బీడీ కార్మికులు సిద్దంగా ఉండాలన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం!

**బాన్సువాడ, (ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చి 16** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. దళిత స్పీకర్ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితున్ని స్పీకర్ ను చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ జంగం గంగాధర్, జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు కాలేక్. కృష్ణ రెడ్డి, నార్ల సురేష్ గుప్తా, ఎజాస్, వెంకన్న నందు, నార్ల రవీందర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మహిళా ప్రయాణికురాలు మెడలో నుంచి బంగారం వెండి అపహరణ

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 16** ప్రయాణికురాలు మెడలో నుంచి బంగారం,వెండి వస్తువులను ఆటో డ్రైవర్ దోచుకెళ్లిన సంఘటన శనివారం నిజాంసాగర్ మండల కేంద్రము చోటుచేసుకుంది.ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ..మార్డి గ్రామానికి చెందిన మ్యాతరీ భూమవ్వ భర్త లక్షమయ్య తన కూతురి ఇంట్లో పూజ ఉన్నదని అచంపేట గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మహిళా నిజాంసాగర్ బస్సు స్టాండ్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తుండగా ఒక అటో డ్రైవర్ మరియు ఒక మహిళా ఆమెను అచంపేటకు తీసుకు వెళ్తా అని ఆటో ఎక్కించుకొని ఆమెను నిర్మానుశ్య ప్రదేశానికి తీసుకువెళ్లి ఆమె వద్ద గల రెండు తులాల బంగారరం,20 తులాల వెండి వస్తువులను ఎత్తుకెళ్ళినారు అని పిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా!

**(ప్రజా జ్యోతి) ఆర్ సి వర్ని మార్చ్ 16.** నిజాంబాద్ జిల్లా వర్ని మండలం సత్యనారాయణపురంలో రూ. 70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన సిసి రోడ్ల నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాజిరెడ్డి, సాయిబాబా, కృష్ణ, కరీం, రంజానాయక్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం!

### పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి!



**(ప్రజా జ్యోతి) బాన్సువాడ, ఆర్ సి మార్చి 16.** ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను, వృత్తి, వ్యాపార లైసెన్స్ లు, నల్లా బిల్లులు వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి 25 శాతం సబ్సిడీ ఉన్నందున ఈనెల 31లోగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అసోమ్ వాసుల హక్కుల దివిటీ ఫోంగ్లో!

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత

**రామారెడ్డి మార్చ్ 16(ప్రజా జ్యోతి)** మరుగున పడిన అనేకమంది భారతీయ స్వాతంత్ర్య సమరయోధులలో వీర్ సెంగ్యా శంభుధన్ ఫోంగ్లో ఒకరు. బ్రిటిష్ వలస రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన భారతీయ ఆదివాసీ వీరయోధుడు ఫోంగ్లో. అతను అస్సాంలోని ప్రస్తుత దిమా హసావో జిల్లాలోని ఉత్తర కాచర్ హిల్స్ లోని లాంగ్ ఖోర్ అనే చిన్న గ్రామంలో 1850, మార్చి 16న జన్మించాడు. బాల్యం నుండి శంభుధన్ ఎల్లప్పుడూ తన ప్రజల సంక్షేమం గురించి శ్రద్ధ వహించేవాడు. గతంలో అంటే 1832లోనే బ్రిటిష్ వారు తొలిసారి కాచర్ ను స్వాధీనం చేసుకున్నప్పటి విషయాన్ని తెలుసుకొని అతను చాలా బాధపడ్డాడు. ఆ తరువాత వారు డిమాసా భూభాగాన్ని కూడా ఆక్రమించడమే కాకుండా 'విభజించు పాలించు' వ్యూహాన్ని అమలు చేశారు. ఇలా డిమాసా భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ వారు కనీసం అక్కడి స్థానికుల హృదయాలను కూడా గెలుచుకోలేకపోయిన అమానవీయతను ఫోంగ్లో గమనించాడు. ఇటువంటి దుశ్చర్యలు క్రమంగా బ్రిటిష్ పాలనపై తిరుగుబాటుకు దారితీశాయి.

### బానిసలుగా జీవించకూడదని...!

1832లో బ్రిటీష్ వారు సదరన్ క్యాచర్ ను మరియు 1854లో ఉత్తర కాచర్ ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారి పాలనలోనే మగ్గుతున్న ఈ చర్యలను ఫోంగ్లో తీవ్రంగా వ్యతిరేకించాడు. అస్సాం ప్రజలను పాలించే హక్కు బ్రిటీష్ వారికి లేదని, స్వదేశీయులను నిర్వీర్యం చేసేందుకే ప్రాదేశిక ఎత్తుగడలు జరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డాడు. స్వదేశీయులు స్థానికంగా స్వేచ్ఛను కోల్పోతే సహించేది లేదని హెచ్చరించాడు. 'స్వేచ్ఛను కోల్పోవడం అంటే బానిసత్వాన్ని స్వీకరించడం కదా! అని ఆవేశపడ్డాడు. కష్టాలు ఎన్నైనా భరించవచ్చు కానీ బానిసత్వం అలా కాదు కదా! అస్సాం ప్రజలు బానిసలుగా విదేశీయుల క్రింద జీవించడం ఆత్మగౌరవం కోల్పోవడమే.. కాబట్టి ఒక విదేశీ శక్తి తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంలో ప్రజలెవరు వారికి సహకరించకూడదు' అని ఫోంగ్లో ప్రచారం నిర్వహించాడు. ప్రజలను నిరసనలు తెలపడానికి మరియు అధికారులను ప్రతిఘటించడానికి అతను ఉత్తర కాచర్ హిల్స్ గుండా విస్తృతంగా పర్యటించాడు. దారి పొడవునా పరిచయాలు, మద్దతుదారులను కూడగట్టుకున్నాడు.



### మద్దతుదార్లను కూడగట్టుకుని...!

ఫోంగ్లో తగినంత మంది యువకులను సేకరించి ఒక విప్లవ శక్తులను కూడగట్టి అతను మైబాంగ్ లో వారికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు. బ్రిటీష్ ప్రభుత్వం శంభుధన్ వ్యూహం ఎత్తుగడల గురించి



తెలుసుకొని ఆందోళన చెందింది. సైన్యం కూడా కఠినంగా స్పందించింది. గుంజుమ్ సబ్ డివిజనల్ అధికారి సైన్యాన్ని పిలిపించి శంభుధన్ పేరు మీద అరెస్ట్ వారెంట్ జారీ చేశాడు. అతడిని అరెస్టు చేసేందుకు సైన్యాన్ని మైబాంగ్ కు పంపించాడు. శంభుధన్ దృష్టికి ఈ విషయం తెలియగానే, వెంటనే తన సైన్యాన్ని ఏర్పాటు చేసి మైబాంగ్ లోని తన శిబిరంపై దాడి చేసిన బ్రిటిష్ అధికారులను కొందరిని చంపాడు. తదుపరి ఎన్ కౌంటర్లలో, బ్రిటీష్ సైన్యం శంభుధన్ కూడగట్టుకున్న బలాన్ని మరియు శక్తిని పసిగట్టింది. చివరికి బ్రిటీష్ వారు అతనిని ద్రోహపూర్వకంగా ఓడించారు. నార్త్ కాచర్ హిల్స్ లోని లోతైన అడవిలో పట్టుబడి, బ్రిటిష్ సైన్యం దాడికి గురయ్యాడు. అక్కడి అడవిలోనే లోతైన గాయాలతో 1883, ఫిబ్రవరి 12న శంభుధన్ ఫోంగ్లో అమరుడైనాడు. అసోమ్ వాసుల హక్కుల కోసం పోరాడిన శంభుధన్ ఫోంగ్లోను "ది అన్ టోల్డ్ హీరో ఆఫ్ ఇండియాస్ ఫ్రీడమ్ స్ట్రగుల్" అని పిలుస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం

**నాగిరెడ్డిపేట్, మార్చి 16(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ,నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట గలిపారని అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ సభ ముందుకు కొనసాగద్దనే ఉద్దేశ్యంతో ఇట్లాంటి భాషను ఉపయోగిస్తున్నరన్నారు .అసెంబ్లీ సజావుగా కొనసాగితే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులు బయట పడతాయానే భయంతో అసెంబ్లీలో గంధరగోళం సృష్టించి అసెంబ్లీ కొనసాగకుండా చేస్తున్నారు. అత్యుత్తమ పదవిలో ఉన్న దళిత స్పీకర్స్ పై అనుచిత వాక్యాలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళితుని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకో లేకపోతున్నారు.అనంతరం ర్యాలీగా తరలివెళ్లి నిరసన చేపట్టి బోధన్ –హైదరాబాద్ ప్రధాన రహదారి పై కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేసారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు సాయ గౌడ్,నాయకులు ఫారుక్ సాబ్,షాహీద్ పాషా,నర్సింహా రెడ్డి,సురేందర్ గౌడ్, జీవరత్నం,బాల్ రెడ్డి, మధు, ఆరిఫ్, వెంకయ్య,సంతోష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

